

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం 26 ఏప్రిల్ 2024 పేజీలు 8

## సొంత గూటికి 'మ్యాడం' బాలకృష్ణ

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి, కొండంద రెడ్డి



వివరాలు 5లో

## దళారులకు అమ్మి... మోసపోవద్దు..!

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి



వివరాలు 8లో

## 30న అల్లాదుర్గంకి ప్రధాని మోదీ రాక

సభ స్థలాన్ని పరిశీలించిన మెదక్ డీఎస్పీ



వివరాలు 8లో

## వెంకట్రాంరెడ్డి నామినేషన్‌కు తరలిన బిఆర్ఎస్ కార్యకర్తలు



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్ కు మద్దతుగా గురువారం నాడు కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ముందుగా కౌడిపల్లి గ్రామ శివారులో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఘనంగా స్వాగతం పలికి పార్టీ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీతో మెదక్ తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి ,అమర్ సింగ్ రాథోడ్, సత్యనారాయణ రెడ్డి, రుద్రప్ప మనోహర్ రెడ్డి, పోల నవీన్ కుమార్ , కిశోర్ గౌడ్, వీరారెడ్డి, గౌరెడ్డి, మాజీ సర్పంచులు లాక్యానాయక్ సత్తయ్య, శివ రాములు,దూద్యా నాయక్ ,వెంకన్న తాటి నర్సింలు,,శ్రీనివాస్,బెస్త అనిల్ కుమార్,యువ సేన సభ్యులు సందీప్ కుమార్,రాజశేఖర్, కళ్యాణ్, భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# రేవంత్ రాజీనామాకు... నేను సిద్ధం..

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్

**అమరవీరుల స్థూపం వద్దకు రా మేధావులకు రాజీనామాలు సమర్పిద్దాం. మనలో ఎవరు మాట తప్పిన వారే స్పీకర్ కు సమర్పిస్తారు**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం ఆరోగ్యారెంటీలు అమలు చేయడం నిజమైతే నేను రాజీనామాకు సిద్ధమేనని నువ్వు కూడా సిద్ధమేనా అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా రాజీనామాలు మేధావులకు సమర్పిద్దాం ఎవరు నెగ్గితే వారు ఉంటారు మాట తప్పిన వారి రాజీనామాలు మేధావులు స్పీకర్కు సమర్పించి రాజీనామాలు ఆమోదింప చేస్తారు దీనికి ముఖ్య మంత్రి సిద్ధమైన అంటూ మాజీ మంత్రి హరీష్ రావు సవాలు విసిరారు గురువారం మెదక్లో మెదక్ పార్లమెంటు బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తరపున నామినేషన్ వేసేందుకు వచ్చిన హరీష్ రావు మెదక్ పట్టణంలో ధ్యాన్చంద్ చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వద్దకు రోడ్ షో నిర్వహించి రాందాస్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు ఈ మీటింగ్ లో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు రేవంత్ రెడ్డి కొడంగల్ లో మాట ఇచ్చి తప్పారని మాట తప్పడం ఆయనకు కొత్తేమీ కాదని విమర్శించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సవాలను స్వీకరించి రాకపోతే తెలంగాణ ప్రజలకు వారి పరిస్థితి అర్థం అవుతుందని అన్నారు కొడంగల్ లో రాజకీయ సన్యాసం తీసుకుంటా అని తోకముడిచినట్టే ఇప్పుడు అదే అవుతుందని ఆయన అన్నారు 25 సంవత్సరాలుగా మెదక్ లో టీఆర్ఎస్ జండా ఎగురుతుంది అన్నారు మెదక్ జిల్లా గులాబీ అడ్డ మళ్లీ బి ఆర్ ఎస్ గెలుస్తుందని ఆయన అన్నారు 10 ఏళ్లలో కెసిఆర్ ఏం చేశాడని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారన్న కేసీఆర్ వల్లనే మెదక్ జిల్లా ఏర్పడిందని కాబట్టే నువ్వు మెదక్ కు వచ్చి నామినేషన్ వేసావ్ అన్నారు ఇందిరాగాంధీ బీహెచ్ఈఎల్ తెచ్చిందని అబద్ధం చెబుతున్న అన్నారు 1952లో బిహెచ్ఇఎల్ స్థాపించబడిందన్నారు.

వివరాలు 2లో

# రేవంత్ రాజీనామాకు...

# నేను సిద్ధం..

## అమరవీరుల స్థూపం వద్దకు రా మేధావులకు రాజీనామాలు సమర్పిద్దాం. మనలో ఎవరు మాట తప్పిన వారే స్పీకర్‌కు సమర్పిస్తారు

మొదటిపేజీ తరువాయి...

1980లో ఇందిరా మెదక్ ఎంపీగా ఉన్నారన్నారు జిల్లాలు ఏర్పాటు చేసి మెడికల్ కళాశాలలో మంజూరు చేసింది కేసీఆర్ మాత్రమే అన్నారు రేవంత్ రెడ్డి ఎవరి మీద ఒట్టు పెట్టిన ప్రజలు నమ్మరని అన్నారు ముఖ్యమంత్రి హరీష్ రావు ఎత్తు గురించి మాట్లాడుతున్నాడు అన్నారు తల మీద ఉన్న ధ్యాస రైతులపై ఉంచాలన్నారు బిజెపి పార్టీ నేత రఘునందన్ రావు మాటలు నమ్మడం అంటే నీళ్లు లేని బావిలో దూకడమేనని ఎద్దేవా చేశారు.దుబ్బాకలో అలా మాట్లాడినందుకు అక్కడి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు బిజెపి ఎవరికి న్యాయం చేయలేదన్నారు ఇక్కడ టిఆర్ఎస్ గెలిస్తే 6 గ్యారంటీల అమలుకు మలుపు అయితదని అన్నారు టిఆర్ఎస్ గెలిస్తే కాంగ్రెస్ మెడలు వంచడం సాధ్యమైతుందన్నారు టిఆర్ఎస్ పార్టీకి మంచి అభ్యర్థి దొరకడంతో భారీ మెజారిటీతో గెలుస్తామన్నారు ఒకాయన ఆరో తరగతి మరొక ఆయన బ్లాక్ మెయిల్ అభ్యర్థికి పోటీగా ఉంటున్నారు అన్నారు ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేసే వ్యక్తిని ప్రజలు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి స్థానిక నేతలు పాల్గొన్నారు





## ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్



మెజర్ న్యూస్ పుల్కల్; రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా ను దళిత జర్నలిస్టుల ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాషాపోగు జాన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. అనంతరం సంఘం ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులుగా మంత్రిని ఉండాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించి గౌరవ అధ్యక్షులుగా ఉండేందుకు అంగీకారం తెలిపారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటిని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.దళిత జర్నలిస్టుల హకులకోసం, సంక్షేమం కోసం కృషి చేసానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్ ప్రకాశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్ మహబ.

## కొడకంచి బీఆర్ఎస్ ఎంపీటీసీ సంతోష మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:కొడకంచి ఎంపీటీసీ సంతోష మహేష్ గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా పాలన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీ జనాభాయి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, నర్సింలు, మహేష్ గౌడ్, అజారుద్దీన్, రవీందర్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసిన నర్సాపూర్ పదో వార్డ్ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : సిద్దిపేటలో జరిగిన విజయ సంకల్ప మహాసభకు గురువారం నాడు నర్సాపూర్ నుండి బిజెపి నాయకులు భారీగా బయలుదేరి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో పాటు మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను నర్సాపూర్ పదవ వార్డ్ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## తూప్రాన్‌లో ఘనంగా సీతారాముల రథోత్సవం

### మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని సీతారాముల విమాన రథోత్సవం ఘనంగా బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా ఊరేగించారు, భక్తుల హర్ష ధ్యానాలు భాజా భజంత్రీలు భక్తుల కోలాటాల మధ్య జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో ఇతర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి ముక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ మాట్లాడుతూ గతంలో తూప్రాన్ పట్టణంలోని పురాతనమైనవి సీతా రాముల వారి కల్యాణోత్సవం ప్రతి సమస్యను నిర్వహించడం జరుగుతుంది, కానీ నూతనంగా అన్ని అలయాల్లో ఏ విధంగా నిర్వహిస్తున్నారో రథోత్సవంలో గతము నుండి పురోగతులు, అప్పటి గ్రామ సర్పంచులు, నేటి మున్సిపల్ చైర్మన్ ను రథోత్సవం పై కూర్చున్నవారు, ఈ సాంప్రదాయం నచ్చక పాలకమండలి సభ్యులతో ఇతర సంఘాల నాయకులు ఏ మున్సిపల్ చైర్మన్ గెలిచిన రథోత్సవం పై కూర్చోవద్దని నిర్ధారించారు అనేక దేవాలయాల్లో రథోత్సవం నాడు అక్కడి దేవాలయ పురపతులు కూర్చుంటారు కాబట్టి ఇక్కడ కూడా గత దేవాలయాల్లో ఎలా నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరంలో తూప్రాన్ పట్టణంలోని పురాతనమైన శ్రీరాముల వారి రథోత్సవం ఉత్సవ కార్యక్రమం అలా నిర్వహించారు,

# ప్రణాళికాబద్ధంగా పోలింగ్‌కు సన్నద్ధం కావాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




- పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన పై ప్రత్యేక శ్రద్ధ
- ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలను సన్నద్ధం చేయాలి
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు
- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఏప్రిల్ 26వ తేదీ నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈవీఎం యంత్రాల పై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపొందించి, ఇంటి వద్ద ఓటింగ్ దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని సూచించారు. 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలీంగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు.పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి అనుమానాలకు దారి తీసే విధంగా అధికారుల వ్యవహారం ఉండవద్దని అన్నారు. సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, డిఆర్డిఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, ఎలక్షన్ సూపరిడెంట్ హర్దీప్ సింగ్, తహసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# యావాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరికలు

మాజీ ఎంపిటిసి యంజాల స్వామి ఆధ్వర్యంలో చేరికలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామానికి చెందిన సుమారు 60 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గురువారం మాజీ ఎంపీటీసీ యాంజాల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరంతా కలిసి గజ్వేల్ లో గల మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇంటికి వెళ్లారు. నర్సారెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో నామినేషన్‌కు భారీ ఎత్తున బీఆర్ఎస్ నాయకులు

తూప్రాన్ ఉమ్మడి మండలం పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి , పురం మహేష్
భారీ ఎత్తున మెదక్ తరలి వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మనోరహాబాద్ మండలాల నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు మెదక్ పార్లమెంటు బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి గురువారం మెదక్ లో జరిగిన నామినేషన్ దాఖలు కార్యమానికి తూప్రాన్,మనోహబాద్ మండలాల నుంచి మండల పార్టీ అధ్యక్షుల అధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వాహనాల్లో మెదక్ కు బయలుదేరి వెళ్లారు. ఉమ్మడి మండలం లోని పలు గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మనోహర బాద్ మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేష్, యావపూర్ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి ,పార్టీ ముఖ్యనాయకులు ర్యాకల శేఖర్ గౌడ్, పురం రవి తదితరుల ఆధ్వర్యంలో మెదక్ కు బస్సులు, కార్లల్లో తరలి వెళ్లారు.

## నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరిన వివిధ పార్టీల నాయకులు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక కుకునూరుపల్లి మండల పరిధిలోని మార్పడగా ఎర్రవెల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బి ఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది యువకులు పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో కి భారీగా చేరిక జరుగుతున్నాయని ఇవి ఉరువలేక ఇతర పార్టీలు కాంగ్రెస్పై బుర్దజాలుతున్నారని వారు ఎద్దేవా చేశారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మదను భారీ మెజార్టీతో గెలిపించాలని వారికి సూచించారు

ఈ కార్యక్రమంలో చెందిన లచ్చ పేట భాస్కర్ పిఎసిఎస్ డైరెక్టర్ బక్కి నర్సింలు బాలరాజు రవి బాల నర్సు ఇంకా పూర్ మల్లేశం శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి గౌస్ మతిన్ సిరాజ్ కుమార్ షాదుల్లా నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం నరేందర్ వాస రి లింగారావు పిల్లి నాగులు రాములు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు

# అంగన్వాడిలో ఆన్యువల్ డే



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బందారం 3 అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్యువల్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు అంగన్వాడి కేంద్రంలో టీచర్ రజిత ఆధ్వర్యంలో పిల్ల లు తల్లులకు అంగన్వాడి కేంద్రంలో ప్రోగ్రెస్ లో అందజేసి వారిని సంతోషపరిచారు అంగన్వాడి కేంద్రంలో సంవత్సరం నుండి వారికి బోధించిన విద్యతో పాటు ఆటలు పాటలు నేర్పించి వారిని ఉత్సాహవంతులుగా తీర్చిదిద్దినట్లు వారు తెలిపారు

# బిజెపి గెలవాలి మోడీ ప్రధాని కావాలి

- జహీరాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆలే భాస్కర్.
- పుల్కల్ మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం.





మేజర్ న్యూస్ పుల్కల్; మండలం లోని భారతీయ జనతా పార్టీ పుల్కల్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆలె భాస్కర్ రాజ్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో జహీరాబాద్ లో బిబి పాటిల్ గెలవడం ఖాయం అన్నారు కానీ భారీ మెజారిటీ రావాలనే ఉద్దేశంతో కార్యకర్తలు కసితోపని చేయాలన్నారు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు చేరినటువంటి వారందరినీ కూడా కలవాలన్నారు ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి ,సీనియర్ నాయకులు రమేష్ పాటిల్ , అందోల్ అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, మండల కోఆర్డినేటర్ సుమన్, మండల అధ్యక్షులు కుమ్మరి పండరి ,మండల ఉపాధ్యక్షులు నవీన్, లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు జగన్ గౌడ్ ,యాదయ్య, సోషల్ మీడియా కన్వీనర్ మహేష్, దత్తు, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జ్ మోర్చాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి కార్యకర్త సోషల్ మీడియా కన్వీనర్ మహేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.

# పుస్తెమెట్టల పంపిణీ



అందోల్ మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన నిరుపేద పిరగారి భూమమ్మ లింగమయ్య కూతురు చంద్రిక వివాహం సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ కొరబోయిన నాగరాజు (నాని) పెద్ద మనసుతో గురువారం తన వంతు సహాయముగా వారి పెళ్లి శుభకార్యానికి పెళ్లి కూతురుకు పుస్తే మెట్టెలు పంపిణీ చేసారు. తమ వార్డ్ లో నిరుపేదలకు తమ వంతు సహాయంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పెద్దమ్మ తల్లి వార్షికోత్సవానికి ఆహ్వానం



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో నిర్వహించే పెద్దమ్మతల్లి పంచమ వార్షికోత్సవానికి రావాల్సిందిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డికి గ్రామస్తులు ఆహ్వాన పత్రికలో అందజేశారు మే రెండో తేదీ నుండి నాలుగో తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తామని ముదిరాజ్ పెద్దలు తెలిపారు నాలుగో తేదీ చివరి రోజు అమ్మవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇట్టి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వాసవి లింగారావు గ్రామ మాజీ సర్పంచ్ మహాదేవ్ మాజీ మండల ఎంపీపీ అనంత పద్మ నరేందర్ ముదిరాజ్ సంఘ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా డి ఆర్ డి ఓ.



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి.ఆర్.డి.ఓ, జయదేవ్ ఆర్య,గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంటర్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు ట్రక్ షీట్స్ ఎంట్రీ చేయాలని క్రమంగా వచ్చిన వడ్లను వరుస క్రమంలో కాంటలు నిర్వహించాలని సూచించారు. మ్యాచర్ 17 శాతం మించకుండా చూసుకోవాలని వడ్లు జాలి పట్టిన తర్వాతనే తూకం వేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను నర్సరీని పరిశీలించారు. సందర్భంగా వేసవికాలం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ఉదయం తొందరగా వచ్చి కొలతల ప్రకారం పనులు పూర్తి చేసుకునే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో 250 మంది కూలీలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. వచ్చే హరితహారం నాటికి నర్సరీలో పెంచుతున్న మొక్కలు అందుబాటులోకి వచ్చే విధంగా సస్యరక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీ ఓ ఖాజా మోహన్ ఉద్దీన్, ఏపీఎం బాబురావు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, టి ఏ మాధవి, సీసీ సిద్ది మల్లయ్య, సెంటర్ నిర్వాహకులు నవనీత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

- కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం.
- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు కోసం గ్రామాలలో పోలింగ్ స్థాయి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ బిజెపి గెలుపు కోసం కష్టపడాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు విజయపాల్ రెడ్డి అన్నారు... గురువారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలింగ్ స్థాయి బూత్ అధ్యక్షులు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ప్రతి గ్రామంలో పోలింగ్ స్థాయి బూత్ అధ్యక్షులు నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడంతోపాటు . మూడోసారి కూడా బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు.. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. మాజీ సర్పంచులు నాయకులు సూర్య ప్రకాష్ అశోక్ వడిత సుభాష్.. శ్రావణ్ కుమార్ .. మంగళ కృష్ణ.. బాబు రాథోడ్ సురేందర్ రెడ్డి శ్రీహరి. జాడురాజు లక్ష్మణ్ సురేష్ విజయ్ నారాయణ బుగుడాల కృష్ణ .. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా

- నీలం మధు గెలుపే మా ఆశయం
- ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు.



జగదేవపూర్,మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపే తమ లక్ష్యం గా కార్యకర్తలు పనిచేస్తామని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గత టిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. ఇచ్చిన హామీలలో పేదలకు డబుల్ బెడ్ రూమ్, దళితుణ్ణి ముఖ్యమంత్రి, ఇంటింటికి మంచి నీరు,ఇంటికో ఉద్యోగం, లాంటి ఎన్నో హామీలను ఇప్పటికి ఇప్పుడు ఏ..వొక్కటి కూడా ప్రజలు మరవలేదని ఏ.. గ్రామానికి వెళ్లిన, ప్రజలు మరవలేదని వాటిని నెమరు వేసుకుంటూనే ఉన్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేస్తూ ప్రజలతో శభాష్ అనిపించుకుంటున్నారన్నారు. వీటన్నింటి దృష్టి పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు ని ఎంపిక చేయడం గొప్ప విషయమని అన్నారు. జరగబోయే లోకసభ ఎన్నికల్లో నీలం మధు ని ఎంపీగా గెలిపించి తీరుతామని అన్నారు.

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ ప్రాంత రైతులకు తాగు సాగునీరు అందించేందుకు బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ శంకుస్థాపన చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు.. పెద్ద శంకరంపేట మండలానికి కాలేశ్వరం 19 ప్రాజెక్టు ద్వారా తాగు తాగునీటిని అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తే వాడిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను నెరవేర్చలేరని విమర్శించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలు తప్పడం ఆయనకు అలవాటైపోయింది అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ.. వృద్ధులకు 4000 రూపాయల పింఛన్ వికలాంగులకు 6000 రూపాయల పింఛన్ రైతులకు పంట సహాయం కింద 15000 రూపాయలు.. మహిళలకు 2500.. నిరుద్యోగులకు 4 00 నిరుద్యోగ భృతి.. రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రస్తుతం ఆ హామీలను మర్చిపోయిందన్నారు.. పెద్ద శంకరంపేటలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలు హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జగన్ శ్రీనివాస్ జెడ్పిటిసి విజయరామరాజు.. నాయకులు సురేష్ గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన చేనేత చైర్మన్

## : పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట చేనేత సహకార సంఘం చైర్మన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వర్కలా అశోక్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఆందోల్ నియోజకవర్గం పర్యటనలో ఉన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌతమ్ రెడ్డిని పరమార్శించేందుకు వచ్చిన ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత సహకార సంఘం చైర్మన్ అశోక్ ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అయన వెంట నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్ లతోపాటు పలువురు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలుపు... అభివృద్ధికి మలుపు

## అశీర్వాదించండి.. అండగ ఉంటా బీజేపీ, బిఆర్ఎస్ మాటలు నమ్మోద్దు



కంగ్టి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి మాత్రమే ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయల కుంభకోణాలు చేసి పేద ప్రజల నెత్తిన బండరాయిని మోపిందని, ఆ బండరాయిని తొందరలోనే సీఎం రేవంత్ రెడ్డి తీసేస్తున్నారని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కర్, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కంగ్టి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని, ముఖ్యంగా రోడ్లు అభివృద్ధి కోసం పార్లమెంట్ లో పెద్దలను ఒపించి మంజూరీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, నీరు పేదలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ, నిత్యావసర వస్తువుల మీద రేట్లు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని దుయ్యబట్టారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి బండరాయిని తొందరలోనే పెకిలించి తీసేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, ఫ్రీ బస్సు, ఆరు గ్యారెంటీలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సొంత గూటికి 'మ్యాడం' బాలకృష్ణ

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి, కొందండ రెడ్డి




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నేత మ్యాడం బాలకృష్ణ సొంత గూటికి చేరుకున్నారు. గురువారం నాడు ఆయన గాంధీ భవన్ లో టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,కోదండ రెడ్డి లు మ్యాడం బాలకృష్ణ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ను మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బలోపేతం చేయడంలో బాలకృష్ణ కీలక పాత్ర పోషించారు. అనేక ప్రజా ఉద్యమాలు నడిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను వెన్నుదన్నుగా నిలిచారు. కొన్ని పరిస్థితుల దృష్ట్యా కొంతకాలం క్రితం పార్టీని వీడాల్సి వచ్చింది. నేడు కాంగ్రెస్ ఆహ్వానం మేరకు ఆయన తిరిగి గాంధీ భవన్ చేరుకుని కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయన రాకపట్ల జగ్గారెడ్డి అభినందించారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ కోసం మరింత కష్ట పడి పని చేయాలని జగ్గారెడ్డి, కొదండరెడ్డి లు మ్యాడంకు సూచించారు. పార్టీ విజయానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మ్యాడం బాలకృష్ణ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. అరు గ్యారెంటీలు అమలుతో ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తిగా వున్నారని ప్రజల అభీష్టం మేరకు తిరిగి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

# సమిష్టిగా పనిచేసి మెదక్ సీటును మోడీకి కానుకగా ఇద్దాం

## బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి మెదక్ పార్లమెంట్ సీటును ప్రధాని మోడీ కి కానుకగా ఇద్దామని పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయానికి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ భారత దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు బీజేపీ కి ఓటేయాలన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. దేశ ప్రజల ఆశీస్సులతో మళ్ళీ మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మనమంతా కాషాయ జెండా కింద పనిచేస్తున్నామని, జిల్లా ఆఫీస్ వేరు, అసెంబ్లీ ఆఫీస్ వేరుకాదన్నారు. ఈ సందర్భంగా మెదక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు రఘునందన్ రావు సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ, నిజాంపేట జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, జిల్లా నాయకులు నందా రెడ్డి, నల్లాల విజయ్, సుభాష్ చంద్రబోస్,ఎక్కల దేవి మధు, కల్కి నాగరాజు,లోకేష్, వడ్ల జనార్దన్, రంజిత్ రెడ్డి పట్టణ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 30న అల్లాదుర్గంకి ప్రధాని మోదీ రాక

## సభ స్థలాన్ని పరిశీలించిన మెదక్ డీఎస్పీ



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ మెదక్ జిల్లా అల్లాదుర్గం రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ లు పూర్తవుతున్న నేపథ్యంలో బీజేపీ ప్రచార సభలను సిద్ధం చేస్తోంది. ఈ నెల 30న జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగా అల్లాదుర్గం ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించే ప్రచార సభలో పాల్గొననున్నారు. గురువారం సాయంత్రం మెదక్ డీఎస్పీ రాజేష్, అల్లాదుర్గం సర్కిల్ సీఐ రేణుక లు సభ స్థలాన్ని పరిశీలించారు.

సూర్య
శుక్రవారం
26 ఏప్రిల్ 2024

# దుష్యంత్ ప్రతిభ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీచైతన్యకాలేజీ నల్లకుంట బ్రాంచిలో దుద్దుకూరి దుష్యంత్ 465/470 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచాడు.కాలేజీ ప్రిన్సిపాల్ రాధికారెడ్డి దుష్యంత్‌ను అభినందించారు. దుష్యంత్ తల్లిదండ్రులు వెంకటశోభనాచలం,జ్యోతిప్రసన్న . మంచి మార్కులు వచ్చేలా తీర్చిదిద్దిన కాలీజీ ప్రిన్సిపాల్‌ను దుష్యంత్ తల్లిదండ్రులు ఆత్మీయంగా సత్కరించారు.

# పద్యనాటక ప్రదర్శన



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కల్పనా కళానికేతన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయబారం కర్ణసందేశం పద్యనాటకాల్లోని పలు అంశాలను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ చలనచిత్ర నాటకరంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జొన్నలగడ్డ జగన్ మోహన్‌రావు, బాలనాగేశ్వర్‌రావు, డి.జంగయ్యగౌడ్‌లు తమ నటనతో అబ్బురపరిచారు. ముఖ్యఅతిథిగా డా.ఎంకేరాము (రసమయి)పాల్గొని నటులను అభినందించారు.జస్టిస్ బూర్గుల మధుసూదన్,శ్రీనివాసరావు, విక్కీమాస్టర్‌లు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.

# 11 రోజుల ఇస్కాన్ వారి గీతా క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

### ఈనెల 29 నుంచి మే 11 వరకు నిర్వాహణ

### ఇస్కాన్ సంస్థ కూకట్‌పల్లి కోఆర్డినేటర్స్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పిల్లలలో ఉన్న ఆధ్యాత్మిక భావనలను తిరిగి ఉత్తేజితం చేసేందుకు ఈ వేసవి సెలవులలో గీతా క్యాంపును 11 రోజుల పాటు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ సంస్థ, కూకట్ పల్లి కోఆర్డినేటర్స్ శ్రీ వాణి, రోమ ,విజయలక్ష్మి తెలిపారు. గురువారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 29 నుంచి మే 11 వరకు దూలపల్లి లోని మైసమ్మ గూడా లో ఉన్న డి ఆర్ ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ 11 రోజుల గీతా క్యాంపులో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందజేస్తామని అన్నారు. మంత్ర మెడిటేషన్, రామాయణ, మహాభారత కథలు, నృఎత్య రూపకాలు, ప్రార్ధనలు , చక్కటి ఆటలను నేర్పిస్తామని చెప్పారు. ఉదయం అల్పాహారము, మధ్యాహ్నము భోజన సౌకర్యాలు కల్పనతో పాటు జంట నగరాలలోని ఏ ప్రాంతము నుండైనా వచ్చేందుకు ఏసి బస్సు సౌకర్యం ఏర్పాటు కల దని వెల్లడించారు. వేసవి తాపము దృఎష్ట్యా ఏసి రూములలో గీతా బోధన చేస్తున్నామని చెప్పారు. ఆరు సంవత్సరముల వయసు పైబడిన పిల్లలు ఈ క్యాంపులో పాల్గొనవచ్చునని తెలిపారు .క్యాంపు వివరాల కోసం 9440 486792, 98490 19590, 9346373661 లను సంప్రదించవచ్చునని స్పష్టం చేశారు. ఫీజు ప్రతి ఒక్కరుకు రూ. 2500 / గా నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు..

## పరుచూరి రఘుబాబు స్మారక నాటక పోటీలు ప్రారంభం




ముసీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయ స్థాయి నాటక, నాటిక ,నాటకాల పోటీలు-2024'రవీంద్రభారతిలో ప్రారంభమయ్యాయి.డా.పరుచూరి గోపాలకృష్ణ, డాక్టర్ వెంకటేశ్వరరావు,గుమ్మడి గోపాలకృష్ణ,శివపార్వతి, ఆచార్య డీఎస్ఎన్‌మూర్తిలు ఈ సభలో పాల్గొన్నారు. నాటికపోటీల ప్రస్థానాన్ని వివరించారు.పర్యావరణ స్పృహతో 'రాత'నాటికను తొలి నాటికగా ప్రదర్శించారు.నటీనటుల ప్రతిభ ఆకట్టుకుంది. వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ ఈ నాటికను ప్రదర్శించింది. పోలుదాసు శ్రీనివాసరావు ఈ నాటకకు రచన, దర్శకత్వం వహించారు.జేబు చెప్పిన ఊసులు నాటకం, రైతేరాజు నాటిక,బూడిద నాటికలను ప్రదర్శించారు. మూడు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు.

# స్కూల్ ఫార్మసీలో ఆతిథ్య ఉపన్యాసం,







హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : అమెరికా, టీవీస్ లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ మెడిసిన్లోని ఫార్మకాలజీ విభాగానికి ప్రొఫెసర్ జోహన్నెస్ డబ్ల్యూ.హెల్, డాక్టర్ మేరీ సి.హార్న్ లు గురువారం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఆతిథ్య. ఉపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ఏర్పాటు చేశారు. 'కాగ్నిటివ్ ఫ్లెక్సిబిలిటీ, అటెన్షన్లో ఎల్-టెస్ట్ సీఏ ఛానెల్ సివవి 1.2 యొక్క అడ్రినెర్జిక్ రెగ్యులేషన్' అనే అంశంపై ప్రొఫెసర్ జోహన్నెస్ డబ్ల్యూ, హెల్, 'న్యూరోనల్ మెచ్యూరేషన్లో నెవిధ్య సెకైన్, కాచెనిన్ ఇంటరాక్టింగ్ ప్రాచీన్, సెక్షన్ జీ2 యొక్క సంభావ్య పాత్ర' అనే అంశంపై డాక్టర్ మేరీ సి.హార్న్ ప్రసంగించారు. తాము గత రాత్ర హెదరాబాద్ ను సందర్శించానుని, అది తమను ఎంతో ఆకట్టుకున్నదని వారు చెప్పారు. ఇక్కడి నుంచి అమ్రూఎత్ సర్ సందర్శనకు వెళుతున్నట్టు తెలిపారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించి, సత్కరించగా, స్కూల్ ఆఫ్ లోని బయోటెక్నాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ధ్రూఎభజ్యోతి చౌదరి వందన సమర్పణ చేశారు.



కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పలు కాలనీ ల లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను వివరిస్తూ తమ అమూల్యమైన ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసుల పోచయ్య గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్, జె కె కాలనీ అధ్యక్షులు శ్యామల రమేష్ గంగాధర్, పొన్నాల రమేష్, బాల్ నర్సింహ,మేకల రాజేష్,శ్రీనివాస్ రెడ్డి,భాను,వెంకట్ పాల్గొన్నారు

# వాగ్గేయకారులకు సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'రాగరాగిణి' సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీ రమణకుమారి, ప్రధానకార్యదర్శి ఎంవీ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో వాగ్గేయకారులు- పద్మశ్రీ డా.శోభారాజు('అన్నమాచార్య భావనా వాహిని' వ్యవస్థాకురాలు, అన్నమయ్యపదకోకిల),కళారత్న,సంగీత సుధానిధి డీవీ మోహనకృష్ణలకు ఆత్మీయసత్కార కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ హాజరయ్యారు. 'భీమన్న సాహితీనిధి' అధ్యక్షురాలు హైమవతి భీమన్న సభాధ్యక్షత వహించారు. తెలుగు భాషా ప్రచార కర్త శైలజ, త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళాజనర్ధానమూర్తి,కవి మిత్ర వీవీ సత్యప్రసాద్ పాల్గొంటున్నారు. ఎంవీ రమణకుమారి,జి.వెంకటిబాబు, కే.హిమజ, శశికాంత్ -గాయనీ గాయకులచే సంగీత విభావరి ఆధ్యాత్మిక పరిమళాన్ని చిందింది.. సత్యదేవ్ కీబోర్డు, యు,.యాదగిరి తబల పై వాద్యసహకారాన్ని అందించారు. వక్తలు పద్మశ్రీ శోభారాజు, డీవీ మోహనకృష్ణల ప్రతిభను కీర్తించారు.

## అంబర్ నగర్‌లో అక్రమ నిర్మానం.. నిర్మాణదారుడి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న స్థానిక నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, అంబర్ నగర్ ఏకశిలా మెడికల్ షాప్ వీధిలో పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికుల ఫిర్యాదుల మేరకు 29 మార్చిన వార్త ప్రచురించడం జరిగింది. ఇప్పటి వరకు అక్రమ నిర్మాణంపై అధదికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆపై అధికారులు ఎలక్షన్ డ్యూటీ అని తప్పించుకున్నారు. ఇదే అదునుగా స్థానిక నాయకులూ కొంతమంది విలేకరుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించేందుకు కురుక్షేత్ర2024

### జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్




బంజారాహిల్స్ న్యూడ్, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతో దోహదం జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ అన్నారు. బంజారాహిల్స్‌లోని జవహర్లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో కురుక్షేత్ర 2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతియేటా తమ కాలేజీ నుంచి కురుక్షేత్ర పేరుతో ఆర్కిటెక్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 10 ఆర్కిటెక్ కాలేజీల నుంచి విద్యార్థులు 12 రకాల క్రీడల్లో మూడు రోజుల పాటు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. క్రీడలతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, జర్నలిజం, డిజైనింగ్, ఫొటోగ్రఫీ రంగాల్లో కూడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. గత పదేళ్ళుగా ఈ కురుక్షేత్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్ఐఏఎస్ ప్రిన్సిపాల్ శాలిని, కోఆర్డినేటర్ ఏకే సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావు గౌడ్‌కి పెరుగుతున్న ప్రజాదారణ



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ లోనిలాల పెట్ , ఉసికే బావి , వినోభా నగర్ తో పాటు పలు కాలనిలలో పాదయాత్ర చేసి బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అభ్యర్థించారు. ఈ పాదయాత్రలో కార్యకర్తలు ప్రజలు జై తెలంగాణ , జై కేసీఆర్ , జై పజ్జన్న నినాదాలు సికింద్రాబాద్ ప్రాంతం అంతా మారుమోగింది. బస్తి నుండి బంగ్లా వరకు పద్మారావు గౌడ్ కి ఓటు మీకే వేస్తామన్న సికింద్రాబాద్ నియోజవర్గ ప్రజానీకం.అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తార్నాక డివిజన్ లో కొంత మంది పదవులకు ఆశపడి ఇతర పార్టీలోకి వెళ్లినంత మాత్రాన బి.ఆర్.ఎస్ పార్టీ కి పెద్ద నష్టం ఏం జరిగింది లేదు అని పార్టీ ని వదిలి వెళ్ళిన వారి కంటే ఇంకొక పది మంది కొత్త లీడర్ లు పుట్టుకొస్తారు అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తార్నాక డివిజన్ లో రోడ్ లు మంచిగా చేసుకున్నాం అని , మంచి నీటి సమస్య లేకుండా చేసిన మని వివరించారు. తార్నాక డివిజన్ లో ప్రతి కుటుంబం తమకు సన్నిహితంగా ఉన్న వారే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు చెప్పిన హామీలు ఏవి సమర్థవంతంగా చేపట్టలేకపోయారు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వరుసగా అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించిన మీరు అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బి.ఆర్.ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ త్రినేత్ర గౌడ్ , యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్ గౌడ్ , కిరణ్ గౌడ్ , కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## - నేరేడ్‌కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం హోటల్ ఎస్విఎం గ్రాండ్, ఆల్విన్ క్రాస్ రోడ్స్ మియాపూర్లో జరిగింది. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సలహాదారు డా. సత్యం శ్రీరంగం, వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కొత్త ఎక్సిక్యూటివ్ కమిటీని కొత్తగా చేరిన సభ్యులను పరిచయం చేసారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లక్ష్మీనారాయణ, నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా డా. సత్యం శ్రీరంగం నియమించినందుకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా సలహాదారు డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, చైర్మన్ ప్రేమ కుమార్, వైస్ చైర్మన్ వడ్డేపల్లి రంగారావు, సలహాదారులు చెన్నారెడ్డి, నర్రా నాగేశ్వర రావు, ట్రెజరర్ సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మన్నే రవి, వెలువోలు శ్రీనివాస రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, ధీరజ్ కుమార్ పెద్దఎత్తున బిల్డర్స్ పాల్గొన్నారు.



### గడ్డం శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి

# భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు-ప్రజలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ తన నామినేషన్ దాఖలు పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించుదుకుగాను బయలుదేరినప్పుడు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్. పార్టీ శ్రేణులు,అభిమానులు,స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు బ్రహ్మరథం పట్టారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మాటలుచెప్పి,అధికారంలోకి వచ్చిందని, బి.ఆర్.ఎస్. పాలనలో అమలు చేసిన పథకాలను సక్రమంగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని ఆయన విమర్శించారు.

# డివిజన్ వారిగా పేరు నమోదు ప్రక్రియ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ కి మద్దతుగా సనత్ నగర్ నియోజకవర్గం తరవున ప్యాట్నీ లోని ఎస్బిఐటి కాలేజ్ ఆడిటోరియంలో మాజీ మంత్రి , ఎం.ఎల్.ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అన్ని డివిజన్ లకు సంబంధించి సన్నాహక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ వారీగా పేరు నమోదు చేసే ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్ గోపాల్ డివిజన్ నుండి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మలేరియా దినోత్సవ ర్యాలీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మూసాపేట సర్కిల్ ఎంటోమొలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ రమేష్ కూకట్ పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృాఎష్ణయ్య, ఎస్ డబల్ ఎం ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ర్యాలీ కూకట్ పల్లి జోనల్ కార్యాలయం బయలుదేరి వివిధ కాలనీలలో దోమల నివారణ వాటి నుంచి వచ్చే వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉప కమిషనర్లు మాట్లాడుతూ 2030 వరకు భారతదేశంలో మలేరియా ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలన్నారు. మలేరియా ను హాని కలిగించే ఆడ అనాలఫీస్ దోమ మన ఇంటి పరిసరాల్లో స్థావరం ఏర్పాటు చేసుకొని రాత్రపూట మాత్రమే కుట్టడం జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూడాలని లార్వా లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ నగేష్ తిప్పర్తి, ఈ ఎఫ్ ఎ లు మహేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ లగ్జరీ వెకేషన్ ప్రాపర్టీ, కమర్షియల్ రిటైల్ స్పేస్‌ల కొనుగోలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎరయా లైఫ్స్పేస్ లిమిటెడ్ దాదావు 30 మిలియన్ల పెట్టుబడితో లోనావాలాలో లగ్జరీ స్టేకేషన్ ప్రాపర్టీని ఆతిథ్య వ్యాపార కొనుగోలులో మరియు అతిపెద్ద మాల్లో దాదావు 470 మిలియన్ల పెట్టుబడితో వాణిజ్య రిటైల్ స్థలాలను కొనుగోలు చేయడంలో జరుగుతున్న పరిణామాలను ఓ ప్రకటన ద్వారా తన ఖాతాదారులకు తెలియజేసింది . భారతదేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రమైన పంజాబ్కు నడిబొడ్డున ఉన్న చండీగఢ్లోని ఉపగ్రహ నగరమైన మొహాలీలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉంది, ఇది ఆతిథ్య వ్యాపారాన్ని విస్తరించడంలో మరియు వృాఎద్ధి సంభావ్య వ్యాపార ప్రాంతాలలో తన పోర్ట్ఫోలియోను విస్తరించడంలో ఎంతో దోహదం చేస్తుంది అని పేర్కొంది.ఎరయా లైఫ్స్పేస్ లిమిటెడ్ దాని డిజైనర్, లగ్జరీ స్టేకేషన్ ప్రాపర్టీల కోసం లొకేషన్ల ఎంపిక విజృాఎంభిస్తున్న లీజర్ టూరిజం మార్కెట్పై తీవ్రమైన అవగాహనను మరియు వివేకం గల ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మక విధానాన్ని అవలంబిస్తున్నట్లు కూడా తెలిపింది.

# శ్రీసాయినాథా దేవాలయంలో ప్రత్యేక పూజలు-అన్నదానం నిర్వహించిన డి.ఎం.సి. రాధా రాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం ఉదయం రాజేంద్రనగర్ డి.ఎం.సి. రాధా రాణి ప్రత్యేకంగా శ్రీషిర్డీ సాయినాథా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు శ్రీగణేష మహరాజ్ పంతుడు ప్రత్యేకంగా డి.ఎం.సి. రాధా రాణికి హారతి ఇచ్చి,ఆశీర్వదించి,తీర్థ,ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాల్‌రాజ్,ఆశోక్‌కుమార్,నీలకంఠం,కృష్ణా యాదవ్,కిశోర్,కాశీ విశ్వనాథ్‌తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

